www.vishalabharati.com
epaper:vishalabharati.com

శనివారం, హైదరాబాద్
28 అక్టోబర్ 2023

# విశాల భారతి

GREATER HYDERABAD

తెలుగు దినపత్రిక



## షాద్ నగర్ లో కాషాయ జెండా ఎగరేద్దాం

బిజెపి సీనియర్ నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి

4



## విద్యార్థి ఉద్యమకారులను విస్మరించిన పార్టీలకు తగిన బుద్ధి చెప్తాం

నిరుద్యోగులకు పూర్తి భరోసా కల్పిస్తూ రాజకీయ పార్టీల మేనిఫెస్టోలను విడుదల చేయాలని,తెలంగాణ ఉద్యమంలో ఉస్మానియా విద్యార్థుల త్యాగాలకు, పోరాటాలకు రాజకీయ పార్టీలు తగిన ప్రాధాన్యత కల్పించాలని టీఎస్ జేఏసీ ఓయూ జెఏసి చైర్మన్ గాదె వెంకట్ డిమాండ్ చేశారు.

3



## బీజేపీ బీసీ ముఖ్యమంత్రి ప్రకటనను స్వాగతిస్తున్నా

సీ ముఖ్యమంత్రి నిర్ణయం శుక్రవారం సూర్యాపేట బిజెపి జన గర్జన సభలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా మాట్లాడుతూ బిజెపి తెలంగాణలో అధికారంలోకి వస్తే బీసీని ముఖ్యమంత్రి చేస్తామని చేసిన ప్రకటనను స్వాగతిస్తున్నానని తెలంగాణ

3



## రోడ్డుపై తెగిపడిన విద్యుత్ తీగలు

విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో ప్రయాణికులకు వాహనదారులకు ఎప్పుడు విద్యుత్ ప్రమాదం జరుగుతుందని ప్రయాణికులు విద్యుత్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

3



# తెలంగాణ ద్రోహులకు అడ్డాగా బీఆర్ఎస్ పార్టీ..

## మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్

- మంత్రి మల్లారెడ్డి ఓ నియంత..
- మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి..
- మేడ్చల్ నియోజకవర్గం లో బీఆర్ఎస్ నుండి భారీ వలసలు..
- ఉద్యమ నాయకుడు నత్తి మైసయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లో చేరిన తెలంగాణ ఉద్యమకారులు

**బోడుప్పల్,విశాలభారతి:** తెలంగాణఉద్యమంలో ఎంతోమంది విద్యార్థులు తమ ప్రాణాలను అర్పించారు. మరెందరోఉద్యమకారులు తమ జీవితాలను పణంగా పెట్టి రాష్ట్ర సాధన కోసం కృషి చేశారని, తెలంగాణ రాష్ట్రం సాధించాక బీఆర్ఎస్ పార్టీ రాజకీయపార్టీగా మారి తెలంగాణ ద్రోహులకు అడ్డాగా మారిందని మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. శుక్రవారం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఉద్యమ నాయకుడు నత్తి మైసయ్య ఆధ్వర్యంలో ప్రజా సంఘాల నేతలు, పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, 500ఉద్యమకారులు,నాయకులు బీఆర్ఎస్ పార్టీ ని వీడి మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ గారు,మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు పోగుల నర్సింహా రెడ్డి ల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ ఉద్యమకారులను పట్టించకొకపోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో మంది ఉద్యమకారుల జీవితాలు రోడ్డున పడ్డాయని తెలంగాణఉద్యమకారులకు జరిగిన

..మిగతా | 2 | లో



# కేసీఆర్ హ్యాట్రిక్ పక్కా

- బీఆర్ఎస్ రాకుంటే మరో అమరావతిలా హైదరాబాద్
- పాలమూరు ద్వారా ఇబ్రహీంపట్నానికి సాగునీరు
- ఇబ్రహీంపట్నంలో మంత్రి హరీశ్‌రావు

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:**రాష్ట్రంలో బీఆర్ఎస్ సర్కార్ రాలేదంటే హైదరాబాద్ మరో అమరావతిగా మారడం పక్కా అని మంత్రి హరీశ్‌రావు అన్నారు. ఇది తన మాట కాదని, రియల్టర్లు చెబుతున్న మాట అని హరీశ్‌రావు తెలిపారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గ పరిధి మన్నెగూడలోని బీఎంఆర్ సార్థ కన్వెన్షన్ హాల్‌లో బీఆర్ఎస్ బూత్ స్థాయి కమిటీల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మంత్రి హరీశ్‌రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా హరీశ్

..మిగతా | 2 | లో



# ఓటర్ చైతన్య యాత్రను విజయవంతం చేయండి

**జస్టిస్ చంద్రకుమార్**

సికింద్రాబాద్, విశాలభారతి: రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే ఓటర్ చైతన్య యాత్రను విజయవంతం చేయాలని మాజీ జస్టిస్ చంద్రకుమార్ అన్నారు.ఓయూలో ఆర్ట్స్ కళాశాల వద్ద శుక్రవారం జాగో తెలంగాణ ,తెలంగాణ రాష్ట్ర ప్రజాస్వామిక వేదిక ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా దశల వారిగా చేపట్టనున్న ఓటర్ చైతన్య యాత్రను అయిన జెండా ఊపి ప్రారంభించారు. మాజీ ఐఏఎస్ ఆకునూరి. మురళీ మాట్లాడుతూ. నేటి నుండి ఉమ్మడి

..మిగతా | 2 | లో



# షాద్ నగర్ లో కాషాయ జెండా ఎగరేద్దాం

**బిజెపి సీనియర్ నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి**

**షాద్ నగర్,విశాలభారతి:** వచ్చే ఎన్నికలలో షాద్ నగర్ లో బీజేపీ పార్టీని గెలిపించడం ద్వారా కాషాయ జెండా ఎగరేద్దామని బిజెపి సీనియర్ నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. శుక్రవారం షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండలపరిధిలోని కొనాయిపల్లి, సంతపూర్, కొత్తపేట,చౌలపల్లి ,బోధనంపల్లి, లేమామిడి, నిర్దవెల్లి గ్రామాలలో బీజేపీ ప్రచారాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారం లేకుండానే 28 కార్యక్రమాలతో ఎన్నో సేవా కార్యక్రమాలు చేసానని, బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం వస్తే నన్ను ఆశీర్వదించాలని మరింత రెట్టింపుతో మరెన్నో కార్యక్రమాల ద్వారా షాద్ నగర్ ను అన్నిరంగాల్లో అభివృద్ధి చేసుకుందామని ఆయన అన్నారు. ఎన్నికలప్పుడు ఓట్ల ఓట్లకోసమే వచ్చే నాయకులను నమ్మి మళ్లి మోసపోవద్దని అన్నారు .ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు సోప్పరి నర్సింహా, సర్పంచ్ మల్లేష్, నర్సింహారెడ్డి, కోడిచర్ల సర్పంచ్ వెంకట్ రెడ్డి, పల్లె అంజయ్య,ఇస్నాతి శ్రీనివాస్,ఆకుల ప్రదీప్,నరేందర్ రెడ్డి,లష్కర్ నాయక్,మోహన్ సింగ్,కుమ్మరి మహేష్,ఉదయ్ గౌడ్, వెంకటేష్, సంగెం శ్రీనివాస్,గోపాల్ రెడ్డి, జైపాల్ రెడ్డి, వివిధ గ్రామాల బిజెపి నాయకులు,కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# ఓటర్ చైతన్య యాత్రను విజయవంతం చేయండి

**జస్టిస్ చంద్రకుమార్**

**సికింద్రాబాద్, విశాలభారతి:** రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే ఓటర్ చైతన్య యాత్రను విజయవంతం చేయాలని మాజీ జస్టిస్ చంద్రకుమార్ అన్నారు. ఓయూలో ఆర్ట్స్ కళాశాల వద్ద శుక్రవారం జాగో తెలంగాణ ,తెలంగాణ రాష్ట్ర ప్రజాస్వామిక వేదిక ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా దశల వారిగా చేపట్టనున్న ఓటర్ చైతన్య యాత్రను అయిన జెండా ఊపి ప్రారంభించారు. మాజీ ఐఏఎస్ ఆకునూరి. మురళీ మాట్లాడుతూ. నేటి నుండి ఉమ్మడి నల్గొండ యాత్ర నిర్వహించనున్నట్లు చెప్పారు.రాష్ట్ర వ్యాప్తంగా 42 రోజుల పాటు యాత్ర నిర్వహించనున్నట్లు చెప్పారు. మత విద్వేషాలు, అవినీతి నియంతృత్వ దోపిడీ పాలనను ఓడించలనే నినాదం తో ఈ యాత్రను చేపట్టినట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో ప్రొపెసర్స్ లక్ష్మీ నారాయణ, ప్రో.పద్మజా షా, వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు వినాయక్ రెడ్డి, హాన్వేష్, చలపతిరావు, ప్రదీఫ్, ఎస్.ఎల్.పద్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

# అన్ని పార్టీలు బీసీ ముఖ్యమంత్రి ప్రకటించాలి

**బీసీ సంక్షేమ సంఘం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు నీరేడి భూపేష్ సాగర్**



ముషీరాబాద్,విశాల భారతి: రాష్ట్రంలో జరగబోయే ఎన్నికల్లో బిజెపి తరహాలో అన్ని పార్టీలు బిసి ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటించాలని బీసీ సంక్షేమ సంఘం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు నీరేడి భూపేష్ సాగర్ డిమాండ్ చేశారు. ఒకవేళ ప్రకటించకపోతే అన్ని రాజకీయ పార్టీలో గెలిచిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలందరూ జాయింట్ యాక్షన్ కమిటీగా ఏర్పడి బహుజన ప్రభుత్వం ఏర్పాటు చేయాలని కోరారు. శుక్రవారం బషీర్బాగ్ లోని జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద బీసీ నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో బీసీ వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న రాజకీయ పార్టీలను భూస్థాపితం చేయాలన్నారు. కొన్ని పార్టీలు పేరుకే బీసీల జపం చేస్తున్నాయని ఈ వైఖరిని విడనాడాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిసి యువజన సంఘం రాష్ట్ర కన్వీనర్ రాజకుమార్, బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాజేందర్, అడ్వకేట్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.





# తెలంగాణ ద్రోహులకు అడ్డాగా బీఆర్ఎస్ పార్టీ

- మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్.
- మంత్రి మల్లారెడ్డి ఓ నియంత..
- మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి..
- మేడ్చల్ నియోజకవర్గం లో బీఆర్ఎస్ నుండి భారీ వలసలు..
- ఉద్యమ నాయకుడు నత్తి మైసయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లో చేరిన తెలంగాణ ఉద్యమకారులు

**బోడుప్పల్,విశాలభారతి:** తెలంగాణఉద్యమంలో ఎంతోమంది విద్యార్థులు తమ ప్రాణాలను అర్పించారు. మరెందరోఉద్యమకారులు తమ జీవితాలను పణంగా పెట్టి రాష్ట్ర సాధన కోసం కృషి చేశారని, తెలంగాణ రాష్ట్రం సాధించాక బీఆర్ఎస్ పార్టీ రాజకీయపార్టీగా మారి తెలంగాణ ద్రోహులకు అడ్డాగా మారిందని మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. శుక్రవారం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఉద్యమ నాయకుడు నత్తి మైసయ్య ఆధ్వర్యంలో ప్రజా సంఘాల నేతలు, పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు, 500ఉద్యమకారులు,నాయకులు బీఆర్ఎస్ పార్టీ ని వీడి మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ గారు,మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు పోగుల నర్సింహా రెడ్డి ల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ ఉద్యమకారులను పట్టించకొకపోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో మంది ఉద్యమకారుల జీవితాలు రోడ్డున పడ్డాయని తెలంగాణఉద్యమకారులకు జరిగిన అన్యాయానికి, మంత్రి మల్లారెడ్డి నియంతగా వ్యవహరిస్తూ వారి అనుయాయులకే పట్టం కట్టాడన్నారు.ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు.కార్మిక మంత్రి అయినప్పటికీకార్మికులకు పెద్ద ఎత్తున్న అన్యాయం జరిగిందన్నారు, కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు సీనియర్ బి ఆర్ యస్ నాయకులు బొబ్బల లక్ష్మారెడ్డి,బ్రాహ్మణ సంఘం రాష్ట్ర సెక్రెటరీ సూరి జయతులసి, బోడుప్పల్ మాజీ ఎంపీటీసీ నత్తి జంగమ్మ మైసయ్య, ఉట కురి శారద కిషన్ చారి,పొన్నం నీలిమ రవి గౌడ్,మాజీ వార్డ్ మెంబెర్ సింగిరెడ్డి మంగమ్మ జంగా రెడ్డి,మాజీ వార్డ్ మెంబెర్ తూర్పాటియాదయ్య,ముదిరాజ్ సంఘం మాజీ అధ్యక్షులు దొడ్డెల రామస్వామి,సామల జయంద ర్ రెడ్డి,మహేంద ర్ రెడ్డి,రాపోలు శ్రీరాములు,తోటకూర శ్రీశైలం యాదవ్,అమ్మసాని కొండల్ రెడ్డి, మహేందర్ రెడ్డి,మైసగల్ల జానీ కుమార్,ఈగా వెంకటేష్,తలారి వెంకటేష్ యాదవ్,మైసగల్ల సాయి బాబా,ఎక్త గోపాల్,చిల్క స్వామి.ఈ కార్యక్రమంలో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్లు, ప్రధాన కార్యదర్శిలు,సీనియర్ నాయకులు,కంటెస్టెంట్ కార్పొరేటర్లు,యూత్ కాంగ్రెస్, s.c సెల్, బీసీ సెల్, మహిళా, మైనారిటీసెల్,నాయకులుకార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# కేసీఆర్ హ్యాట్రిక్ పక్కా

- బీఆర్ఎస్ రాకుంటే మరో అమరావతిలా హైదరాబాద్
- పాలమూరు ద్వారా ఇబ్రహీంపట్నానికి సాగునీరు
- ఇబ్రహీంపట్నంలో మంత్రి హరీశ్‌రావు

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:** రాష్ట్రంలో బీఆర్ఎస్ సర్కార్ రాలేదంటే హైదరాబాద్ మరో అమరావతిగా మారడం పక్కా అని మంత్రి హరీశ్‌రావు అన్నారు. ఇది తన మాట కాదని, రియల్టర్లు చెబుతున్న మాట అని హరీశ్‌రావు తెలిపారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గ పరిధి మన్నెగూడలోని బీఎంఆర్ సార్థ కన్వెన్షన్ హాల్‌లో బీఆర్ఎస్ బూత్ స్థాయి కమిటీల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మంత్రి హరీశ్‌రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా హరీశ్ మాట్లాడుతూ తెలంగాణలో ఎవరెన్ని జిమ్మిక్కులు పన్నినా కేసీఆర్ హ్యాట్రిక్ పక్కా అని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు ప్రతిపక్షాల మాయలో పడొద్దని సూచించారు. తెలంగాణ రాకముందు, వచ్చిన తర్వాత మారిన పరిస్థితులను, జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు. రాబోయే రోజుల్లో ఇబ్రహీంపట్నం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. పాలమూరు ఎత్తిపోతల ద్వారా ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి సాగు, తాగునీరందిస్తామన్నారు. బీఆర్ఎస్ పథకాలను కాపీ కొట్టి కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో పెట్టిందన్నారు. 70ఏళ్లు పాలించిన కాంగ్రెస్ రైతుబంధు, రైతుబీమా పథకాలను ఎందుకు తీసుకురాలేదని ప్రశ్నించారు. దేశంలో రైతులకు బీమా ఇచ్చిన ఏకైక సీఎం కేసీఆర్ అని అన్నారు. రూ.200 ఉన్న పెన్షన్‌ను రూ.2వేలు చేశామని... మళ్లీ గెలిపిస్తే రూ.5వేలు చేస్తామన్నారు. గ్యాస్ సిలిండర్‌ను రూ.400కే ఇస్తామన్నారు. ఇల్లు లేనివారికి స్థలాలు ఇస్తామన్నారు. బీఆర్ఎస్ మేనిఫెస్టోను కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కాంగ్రెస్ చేస్తున్న మోసపూరిత వాగ్దానాలను ప్రజలకు వివరించాలన్నారు. వచ్చే ఎన్నికల్లోనూ ఇబ్రహీంపట్నంపై బీఆర్ఎస్ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ రాదనుకున్న తెలంగాణను సాధించి, దేశంలోనే ఆదర్శంగా రాష్ట్రంగా తీర్చిదిద్దారన్నారు. కేసీఆర్ వల్లే తెలంగాణ సుభిక్షంగా ఉంటుందన్నారు. తెలంగాణ ఉద్యమంలో రాజీనామా చేయడానికి వెనుకాడిన రేవంత్‌రెడ్డి, కిషన్‌రెడ్డికి రాష్ట్రాన్ని పాలించే అర్హత లేదన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేశ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, డీసీసీబీ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షులు వంగేటి లక్ష్మారెడ్డి, రాష్ట్ర యువ నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్‌రెడ్డి, నాయకులు నోముల కృష్ణగౌడ్, కందాల బలదేవరెడ్డి, బీఆర్ఎస్ తుర్కయంజాల్ అధ్యక్షుడు వేముల అమరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



విశాల భారతి
తెలుగు దినపత్రిక
vishalabharathi
Telugu Daily
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com
శనివారం,
28 అక్టోబర్ 2023
హైదరాబాద్




# విద్యార్థి ఉద్యమకారులను విస్మరించిన పార్టీలకు తగిన బుద్ధి చెప్తాం

**టీఎస్ జేఏసీ, ఓయూ జేఏసీ**

**సికింద్రాబాద్, విశాలభారతి:** నిరుద్యోగులకు పూర్తి భరోసా కల్పిస్తూ రాజకీయ పార్టీల మేనిఫెస్టోలను విడుదల చేయాలని,తెలంగాణ ఉద్యమంలో ఉస్మానియా విద్యార్థుల త్యాగాలకు, పోరాటాలకు రాజకీయ పార్టీలు తగిన ప్రాధాన్యత కల్పించాలని టీఎస్ జేఏసీ ఓయూ జెఏసి చైర్మన్ గాదె వెంకట్ డిమాండ్ చేశారు. విద్యార్థులకు త్యాగాల పోరాటాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో రాజకీయ పార్టీలువిస్మరిస్తున్నాయి. ఉద్యమ కాలంలో విద్యార్థులు రాజకీయ పార్టీలను, ప్రజాసంఘాలను, ప్రజలను ఐక్యం చేసిన చరిత్ర విద్యార్థి ఉద్యమ నేతలకే ఉందని గుర్తు చేశారు. అంతటి త్యాగాలు ఉన్న విద్యార్థి ఉద్యమ నేతలను, ఉస్మానియా యూనివర్సిటీ చరిత్రను నేటి రాజకీయ పార్టీలు నిర్వీర్యం చేసే కుట్ర చేస్తున్నాయని ఆరోపించారు. తెలంగాణ వస్తే ఉద్యోగాలు వస్తాయని గంపెడు ఆశలతో గంటల తరబడి. రోజులు, నెలలు, ఏళ్లు గడిచినా నిరుద్యోగుల ఆశలపై నీళ్లు చల్లుతూ టీఎస్పీఎస్సీ, ప్రభుత్వం కుమ్మక్కై పేపర్ లీకేజీలు, ఉద్యోగాలు రాక నిరుద్యోగ యువత నిరాశ, నిస్పృహలకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్ జేఏసీ,ఓయు జేఏసీ నాయకులు డాక్టర్ కందుల మధు, డాక్టర్ వెంకట గల్లా వెంకట్, సాగబోయిన పాపారావు, ఓదేలు,పూసల రమేష్, అందే కృష్ణ,జానీ, గద్ద క్రాంతి కిషోర్,నోముల వంశి యాదవ్ పాల్గొన్నారు.

# బీజేపీ బీసీ ముఖ్యమంత్రి ప్రకటనను స్వాగతిస్తున్నా

**తెలంగాణ బీసీ ముఖ్యమంత్రి సాధన సమితి చైర్మన్ ప్రొ. గాలి. వినోద్ కుమార్**




**సికింద్రాబాద్, విశాలభారతి:** బీసీ ముఖ్యమంత్రి నిర్ణయం శుక్రవారం సూర్యాపేట బిజెపి జన గర్జన సభలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా మాట్లాడుతూ బిజెపి తెలంగాణలో అధికారంలోకి వస్తే బీసీని ముఖ్యమంత్రి చేస్తామని చేసిన ప్రకటనను స్వాగతిస్తున్నానని తెలంగాణ బీసీ ముఖ్యమంత్రి సాధన సమితి చైర్మన్ ప్రొ. గాలి వినోద్ కుమార్ తెలిపారు. శుక్రవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. గత మూడు సంవత్సరాలుగా సదరన్ పొలిటికల్ అకాడమీ ఏర్పాటుచేసి తెలంగాణలో సామాజిక న్యాయం బీసీ ముఖ్యమంత్రి సాధన కోసం కృషి చేస్తున్నామని గత మూడు నెలలుగా తెలంగాణ బీసీ ముఖ్యమంత్రి సాధన సమితి ఏర్పాటు చేసి ఉమ్మడి తెలంగాణ జిల్లాలో బీసీ ముఖ్యమంత్రి సాధన కోసం అనేక సదస్సులు నిర్వహించామని మా పోరాటంలో భాగంగా తెలంగాణలో 52% జనాభా కలిగిన బీసీల నుండి ముఖ్యమంత్రి చేస్తామని బిజెపి ప్రకటించడం హర్షనీయమని కాంగ్రెస్ టిఆర్ఎస్ అధికారంలోకి వస్తే బీసీలను ముఖ్యమంత్రి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఉచిత విద్య ఉచిత వైద్యము ఉచిత న్యాయము అందరికీ అందిస్తామని బిజెపి చేసిన ప్రకటనను కూడా స్వాగతిస్తున్నామని జనాభా దామాషా పద్ధతిలో అన్ని పార్టీలు ఎమ్మెల్యే అభ్యర్థులకు బి ఫారం లు ఇచ్చి సామాజిక న్యాయాన్ని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# బీసీ ముఖ్యమంత్రి ప్రకటించడం హర్షదయాకం


**బీసీ కులాల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి.**



**ముషీరాబాద్,విశాల భారతి:** తెలంగాణలో బిజెపి అధికారంలోకి వస్తే వెనుకబడిన వర్గాలకు చెందిన వ్యక్తి సీఎం అవుతారని బిజెపి అగ్రనేత కేంద్ర హోం మంత్రి అమిత్ షా వెల్లడించడం హర్షదాయకమని బీసీ కులాల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి అన్నారు. శుక్రవారం దోమలగూడలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బిజెపి తీసుకున్న నిర్ణయం తెలంగాణలో బీసీలను కేవలం ఓటు బ్యాంకుగా వాడుకుంటున్న పార్టీలన్నీ బిజెపిని చూసి నేర్చుకోవాలన్నారు. ఇప్పటికే విడుదల చేసిన అసెంబ్లీ అభ్యర్థుల జాబితాలో బీసీలకు సముచిత ప్రాధాన్యం కల్పించారని, బీసీ ముఖ్యమంత్రి ప్రకటన బీసీ సమాజానికి సరైన గౌరవాన్ని గుర్తింపును కల్పించినట్లు అయిందన్నారు. బీసీని ముఖ్యమంత్రి చేస్తానని స్పష్టం చేయడంతో తెలంగాణలో బీసీ సామాజిక వర్గానికి రాజకీయంగా సరైన ప్రాధాన్యత లభించడం సంతోషంగా ఉందని, జాతీయ బిజెపి పార్టీకి అమీషాకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# అందని ద్రాక్షాల ప్రయివేటు వైద్యం

- చార్జీలపై నియంత్రణ ఎది
- ఇస్టా రీతిగా బిల్లులు వసూలు
- కానరాని ధరల సూచిక
- నిమ్మకు నీరెట్టినట్లు వ్యవహరిస్తున్నవైద్యశాఖ




**మేడిపల్లి,విశాలభారతి:** ప్రయివేటు ఆసుపత్రిలో అనుమతులు తీసుకున్నప్పటి నుండి తప్పనిసరిగా తాము తీసుకునే ధరల సూచిక ఆసుపత్రి వెలుపల ప్రజలకు కనిపించెటట్లు ఎర్పాటు చెయాలని నిబంధనలు చెప్తున్నాయి. కానీ మేడ్చల్ జిల్లా మేడిపల్లి మండలంలో కోన్ని ప్రయివేటు ఆసుపత్రుల యాజమాన్యం ఇందుకు బిన్నంగా వ్యవహరిస్తున్నాయి. ఎన్నో ఎళ్ళ నుండి కోన్ని ఆసుపత్రులలో వారు తీసుకునే బిల్లులకు సంబందించిన ధరల సూచిక వివరాల బోర్డు ప్రజలకు కనిపించె విదంగా ఎర్పాటు చెయాలేదు.. కాని డబ్బే ద్యేయంగా నడుస్తున్న కోన్ని ఆసుపత్రుల యాజమాన్యం అందినకాడికి దోచుకుంటున్నారు. ఇష్టారీతిగా బిల్లులు వేసి చార్జీలు వసూళ్ళు చేస్తూ ఆమాయక పేద ప్రజలను మొసగిస్తున్నారు, ఇంత జరుగుతున్న జిల్లా వైద్య అధికారులు నిమ్మకు నీరెట్టినట్టు వ్యవహరిస్తున్నారు. వైద్య అదికారులు అప్పుడప్పుడు తనిఖీలు నిర్వహిస్తున్నా కోందరి సిబ్బంది చేతివాటం ప్రతర్శించడంతో చర్యలకు వెనకడుగు వేస్తున్నరని వినికిడి.. ప్రతి ఆసుపత్రి వారు వారి సేవలను, ఏర్పాట్లను బట్టి ధరల సూచిక సంబందించిన బోర్డు పెట్టాలి. కాని కోన్ని ఆసుపత్రులు ఆదిక మొత్తంలో బిల్లులు వసూలు చేయాలనె ద్యేయంతో ఇందుకు బిన్నంగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైన జిల్లా వైద్య అదికారి తనిఖీలు ముమ్మరం చేసి విచారణ జరిపి కారకులైన సిబ్బందిపై అలానె మేడిపల్లి మండలంలో వైద్యానికి సంబందించి ధరల సూచిక బోర్డులు పెట్టని ఆసుపత్రులపై చర్యలు తీసుకుని ప్రజలకు అందుబాటులో ఉండె ధరలకే వైద్యం అందేల చూడాలని ప్రజలు కోరుతున్నారు.

# రోడ్డుపై తెగిపడిన విద్యుత్ తీగలు







**మేడ్చల్ విశాలభారతి:** విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో ప్రయాణికులకు వాహనదారులకు ఎప్పుడు విద్యుత్ ప్రమాదం జరుగుతుందని ప్రయాణికులు విద్యుత్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వేళ్తే గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని అయోధ్య కూడలి వద్ద రోడ్డు పక్కన ఉన్న భారీ చెట్టు విరిగి విద్యుత్ తీగలపై పడటంతో విద్యుత్ తీగలు రోడ్డు పై పడ్డాయి ఆ రోడ్డు పై ప్రయాణిస్తున్న వాహనదారులు భయాందోళనలకు గురయ్యారు. విద్యుత్ తీగలు పడ్డ సమయంలో వాహనాలు నిలిపివేయడంతో పెను ప్రమాదం తప్పిందని వాహనదారులు తెలిపారు. దీనితో తెగపడ్డ విద్యుత్ తీగలు పడటంతో భారీగా ట్రాఫిక్ వాహనాలు నిలిచిపోయాయి. దీంతో పలువురు ప్రయాణికులు మాట్లాడుతూ తీసుకున్న జీతానికి కనీసం న్యాయం చేయాలని విద్యుత్ శాఖ అధికారులు ఉంటే ఎంత ఉండకపోతే ఎంత అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి మానస పుత్రిక అయిన హరితహారంలో కోట్లాది రూపాయలు వెచ్చించి మొక్కలు నాటితే వారానికి మూడు రోజులు ట్రీ కటింగ్ పేరుతో వారంలో మూడు రోజులు విద్యుత్ నిలిపివేసి హరితహారంలో నాటిన మొక్కలను ఎప్పటికప్పుడు నరికేస్తున్నారు. కానీ ఎప్పుడు ఏ చెట్టు విరిగి పడుతుందో తెలుసుకొని ఆ చెట్లను నరికేసి ప్రజలు ఇబ్బందులు కాకుండా చూడాలని విద్యుత్ అధికారులను కోరుతున్నారు. బిల్లులు వసూలు చేయడంలో ఉన్న శ్రద్ధ విద్యుత్ సమస్యలను పరిష్కరించడంలో లేదని ప్రయాణికులు వాన దారులు ప్రజలు విద్యుత్ శాఖ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా అధికారుల తీరు మార్చుకోకపోతే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని పేర్కొన్నారు.

# మహిళల గురించి మాట్లాడే సంస్కారం తెలియదా

- మహిళలు రాజకీయాలలో చురుకుగా ఉంటే ఓర్వలేనితనమా..
- రాపోలు రాములు ప్రితి రెడ్డికి బహిరంగ క్షమాపణ చెప్పాలి.
- బోడుప్పల్ డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీ రవి గౌడ్ ..



**బోడుప్పల్,విశాలభారతి:** మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని వేదికలు దొరికితే చాలు ఉకదంపుడు ఉపన్యాసాలు దంచికొట్టే నాయకులకు రాజకీయాలలో చురుకుగా ఉండే మహిళలపై సంస్కార హీనంగా మాట్లాడం సరైంది కాదని బోడుప్పల్ డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీ రవి గౌడ్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం నాడు బోడుప్పల్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో కార్పొరేటర్లు కాటపల్లి లత రాంచంద్రారెడ్డి,బొమ్మకు సుగుణ బాలయ్య, పులకండ్ల హేమలత జంగారెడ్డి, దొంతరబోయిన మహేశ్వరి కృపసాగర్,మోదుగు లావణ్య శేఖర్ రెడ్డి. రేణుక లతో కలిసి మాట్లాడుతూ రాష్ట్ర కార్మిక శాఖమంత్రి చామకూర మల్లారెడ్డి కోడలు,మల్లారెడ్డి హెల్త్ సీటి డైరెక్టర్ డాక్టర్ చామకూర ప్రితి రెడ్డి పై కాంగ్రెస్ నాయకుడు రాపోలు రాములు మీడియా సమావేశంలో ఇష్టానుసారంగా మాట్లాడడం జరిగిందని ఇది మహిళల అభివృద్ధిని కించపరిచే విధంగా ఉందని అన్నారు.రాజకీయాలలో అపారమైన అనుభవం ఉన్న రాపోలు రాములు ఒక మహిళను పట్టుకుని ఇష్టానుసారంగా సంస్కారహినంగా మాట్లాడడం సరికాదని అన్నారు. మహిళల పట్ల ఏలా నడుచుకోవాలో మీ పార్టీ మీకు నెర్పలేదా అని ప్రశ్నించారు. మీకు ఇంట్లో భార్య పిల్లలు ఉన్నారు వారు కూడా రాజకీయాలలోకి వస్తే ఇలా మాట్లాడితే ఏలా ఉంటుందో వారినే అడుగు అంటు హితవు పలికారు.ఇప్పటికైన ప్రితి రెడ్డికి బహిరంగ క్షమాపణ చెప్పాలని లేనిపక్షంలో మహిళల చేతిలో చెప్పు దెబ్బలు తప్పవని హెచ్చరించారు.

# కాంగ్రెస్ విజయాన్ని ఎవడు అడ్డుకోలేడు

- **ఒక మంత్రి ఈగడ్డ మీద అంజన్నను కొట్టెటోడే పుట్టలే అంటుండు**
- **ఎవరిని ఎవరు కొడతారో ప్రజలే నిర్ణహిస్తారు.**
- **డబ్బు మూటలతో ఓట్లు కొనాలను కుంటున్నారు.**
- **ఇక బిఆర్ఎస్ ను ఆదేవుడు కూడా కాపాడలేడు.**
- **కాంగ్రెస్ విజయాన్ని ఇక ఎవడు అడ్డుకోలేడు.**
- **ఎన్నికల ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి వీర్లపల్లి శంకర్.**

**షాద్ నగర్,విశాలభారతి:** మొన్న ఈ మధ్య షాద్ నగర్ కు ప్రచారం కోసం ఓ మంత్రి వచ్చాడు. ఆసభలో ఆయన మాట్లాడుతూ ఈగడ్డ మీద అంజన్నను కొట్టెటోడే పుట్టలే అంటుండు.అరె అసలు ఎన్నికలే కాలేదు.ఎన్నికలకు వెళితే తమకు ఓట్లు వేయాలని ప్రజల దగ్గరకు వెళ్ళాలి కానీ ఇలా మాట్లాడుతారా?ఎవరిని ఎవరు కొడతారో ప్రజలే నిర్ణహిస్తారని,మనచేతిలో ఏమి ఉండదని గుర్తుంచుకోవాలని మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి అన్నారు.షాద్ నగర్ నియోజకవర్గం అప్పారెడ్డి గూడ, మధురాపూర్, దేవునిబండ తండా, పాపిరెడ్డిగూడలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాలలో ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ 2014,2018 ఎన్నికల సమయంలో చెప్పిన వాటికే దిక్కుదివానలేదు.మళ్ళీ 2023లో మళ్ళీ చెపుతున్నరు. ఇక మీ మాటలు నమ్మి టోపీ పెట్టించుకోవడానికి ఎవరూ సిద్ధంగా లేరన్నారు. ఎన్నికల సమయంలో హడావిడిగా శంకుస్థాపనలు చేశారు.చిత్తశుద్ధి ఉంటే 10ఏళ్ల పాటు ఏమి చేసింద్రు అని ప్రశ్నించారు. షాద్ నగర్ లో ఒక్క ఓటువేస్తే ముగ్గురు ఎమ్మెల్యేలుగా చెలామణి అవుతారని, పనిచేసే శంకర్ ను నియోజకవర్గంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ ను గెలిపిద్దామన్నారు.డబ్బు మూటలతో ఓట్లు కొనాలని చూస్తున్నారని,ఇక బిఆర్ఎస్ ను ఓటమి నుంచి ఆదేవుడు కూడా కాపాడలేడు అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ నమ్మి 10 యేండ్లు అధికారం ఇస్తే బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఒరగబెట్టింది ఏమిలేదని, రాష్ట్రంలో ఎవరు సంతోషంగా లేరని,పేదల పార్టీ కాంగ్రెస్ ను గెలిపించుకునేందుకు ప్రజలు నిర్ణయం తీసుకున్నారని అన్నారు. ఈసారి కాంగ్రెస్ విజయం ఆపడం ఎవరితరం కాదన్నారు.షాద్ నగర్ లో ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ కు రాజకీయ బిక్ష పెట్టిన వీరేందర్ రెడ్డి కుటుంబం నుంచి వచ్చిన మహిళ ప్రజా ప్రతినిధిని అవమానాలకు గురి చేసి బయటకు పంపించడం ఎంతవరకు సమంజసం అని అన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రకటించిన 6గ్యారెంటీలను వెంటనే అమలు చేస్తామన్నారు. కాంగ్రెస్ మాట ఇస్తే తప్పదని, మడమ తిప్పదని శంకర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని,తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ ను గెలిపించాలన్నారు.

**కాంగ్రెస్ లో భారీ చేరికలు..**

నియోజకవర్గంలోని హాజీపల్లిలో పలువురు వార్డు సభ్యులు,మధురాపూర్ లో బిఆర్ఎస్ కు చెందిన దాదాపు 200మంది,దేవునిబండతండా సర్పంచ్ మధులతమోహన్ నాయక్ ,పాపిరెడ్డిగూడలో ఉప సర్పంచ్ అబ్బి సుందరయ్య, పలువురు వార్డు సభ్యులతో పాటు దాదాపు 300 మంది కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు.ఆయా కార్యక్రమాలలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గూడ వీరేశం,జడ్పీటీసీలు తాండ్ర విశాలశ్రవణ్ రెడ్డి, పి.వెంకట్రామిరెడ్డి, మాజీ జడ్పీటీసీ శ్యాంసుందర్ రెడ్డి,వేములనర్వ సర్పంచ్ మంజులమల్లేష్ యాదవ్, నాయకులు పట్లూరి జగదీశ్వర్,శ్రీధర్ రెడ్డి,సురేష్ రెడ్డి,అర్జున్ లక్ష్మణ్, భాస్కర్ గౌడ్,అనుమగళ్ల రమేష్,జాంగారి రవి,రూప్లా నాయక్, గిరి యాదవ్, శ్రీనివాస్ యాదవ్, శ్రీనాథ్,కోడూరు రాములు, తైద పర్వతాలు పాల్గొన్నారు.



# మెడిసిటీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో గౌడవేల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం

**మేడ్చల్, విశాలభారతి:** మేడ్చల్ మండల పరిధిలోని గౌడవెల్లి గ్రామంలో మెడిసిటీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో గురువారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించడం జరిగిందిని హాస్పిటల్ యాజమాన్యం తెలిపారు. ఈ వైద్య శిబిరని గ్రామ సర్పంచ్ సురేందర్ ముదిరాజ్ ప్రారంభించారని బీపీ, షుగర్ పరీక్షలు మరియు కంటి పరీక్షలతో పాటు, చెవి, ముక్కు, గొంతు, వరిబీజము, బీజకుట్టు, గడ్డలు, కనతులు, థైరాయిడ్ గడ్డలు, గర్భ సంచికి సంబంధించిన సమస్యలు, కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు, చర్మ సమస్యలు, మోకాళ్ళ నొప్పులు, నడుము నొప్పులు, ఊపిరితిత్తుల సమస్యలు పరీక్షించి మందులు ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ఈ వైద్య శిబిరంలో 150మందికి షుగర్, బీపీ, టెస్టులు చేయడం జరిగిందని ఆపరేషన్ అవసరము ఉన్న 54 మందిని రిఫర్ చేయడం జరిగిందని వారిని మెడిసిటీ హాస్పిటల్ కు తరలించి ఉచిత ఆపరేషన్లు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ వైద్య శిబిరంలో 150మందికి షుగర్, బీపీ, టెస్టులు చేయడం జరిగినది,ఆపరేషన్ అవసరము ఉన్న వాళ్ళ 54 మందిని రిఫర్ చేయడం జరిగిందని. వారిని మెడిసిటీ హాస్పిటల్ కు తరలించి ఉచిత ఆపరేషన్లు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు పి.సదనందు గౌడ్, పాలకుర్తి అనిల్ గౌడ్, ఈ.మల్లికార్జున్, కో ఆప్షన్ సభ్యులు డి.గోపాల్, గ్రామ నాయకులు ఎల్ రాజు గౌడ్, వైద్య శిభిర సిబ్బంది డాక్టర్లు మనిష్, వర్షా, రవితేజ, చాంతిక్, మార్కెటింగ్ ఇంచార్జి కుమారస్వామి, చెరాలు, పలువురు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్, బిజెపి నాయకులు

**మేడ్చల్ విశాలభారతి:** సిఎం కేసిఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను చూసి బిఆర్ఎస్ పార్టీలోకి ఇతర పార్టీల నుండి వలసలు భారీగా పెరిగుతున్నాయని కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. శుక్రవారం మేడ్చల్ మున్సిపాలిటీ 4వ వార్డుకు చెందిన పలువురు బీజేపీ కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక కౌన్సిలర్ తుడుం గణేష్ ఆధ్వర్యంలో మంత్రి మల్లారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. బిజెపి నాయకులు నాగరాజు, భాస్కర్, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులతో పాటు వారి అనుచరులకు మంత్రి మల్లారెడ్డి బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధిని చూసి బిఆర్ఎస్ పార్టీలోకి వలసలు బాగా పెరుగుతున్నాయని అన్నారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికి ఆదాయాని అభివృద్ధిని చూసి ప్రజలు ఓటు వేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమని మూడోసారి కెసిఆర్ సీఎం కావడం పక్కా అని మంత్రి మల్లారెడ్డి జోష్యం చెప్పారు. పార్టీలో చేరిన యువకులు నాయకులు రాబోయే ఎన్నికల్లో కష్టపడి పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు కృషి చేయాలన్నారు. మేడ్చల్ నియోజకవర్గం లో నేను చేసిన అభివృద్ధి ఏ ఎమ్మెల్యే చేయలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శేఖర్ గౌడ్ కౌన్సిలర్ మర్రి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ నరసింహారెడ్డి, నాయకులు సత్యనారాయణ రెడ్డి, ఇంద్ర రెడ్డి, మధుసూదన్ రెడ్డి, 4వ వార్డు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అధ్యక్షుడు వెంకటేష్, వైస్ ప్రెసిడెంట్ నరేష్, కుమార్, వినయ్, పవన్, సాయి, భుజంగరావు, అశోక్, సాయి గౌడ్, ప్రశాంత్, అరవింద్, మారుతి, బిఆర్ఎస్ ఆటో యూనియన్ ప్రెసిడెంట్ శ్యామ్, కాళీ, శివాజీ, బాలు తదితరులు పాల్గొన్నారు.







# అక్కడ ఇవ్వనోళ్లు ... ఇక్కడ ఎట్ల ఇస్తరు

- **60ఏళ్లలో కాంగ్రెసోళ్ళు ఏమి వెలగబెట్టారు.**
- **కొత్త నాయకులు కుట్రతో వస్తున్నారు జాగ్రత్త.**
- **షాద్ నగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే అంజయ్య యాదవ్.**



**షాద్ నగర్ విశాలభారతి:** తెలంగాణ రాక ముందు మన బతుకులు ఎట్లుండే. రాష్ట్రం వచ్చినంకా మన బతుకులు ఎట్ల బాగుపడ్డాయో మన కళ్ల ముందు కనపడుతుంది. కాంగ్రెస్, బీజే పీ పాలిత రాష్ట్రాల్లో తెలంగాణ పథకాలేవి? అక్కడ ఇవ్వనోళ్ళు .. ఇక్కడ ఎట్ల ఇస్తరు?' అంటూ షాద్నగర్ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి అంజయ్య యాదవ్ నిలదీశారు. శుక్రవారం షాద్ నగర్ నియోజకవర్గం బూర్గుల,చిల్కమర్రి,చిన్న చిల్కమర్రి,విట్యాల,పుల్చర్లకుంట తండా,కంసాన్ పల్లి, గిరాయిగుట్ట తండా,వెంకట్రెడ్డి పల్లి తండా ,భీమారం గ్రామాలలో ఎన్నికల అంజయ్యయాదవ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.వృద్ధులు, యువ ఓటర్లను కలుస్తూ 'అభివృద్ధి ఆగవద్దు, సంక్షేమ పథకాలు కొనసాగాలంటే బీఆర్ఎస్ పార్టీకే ఓటు వేయాలి" అంటూ ఆయన అభ్యర్థించారు. సీఎం కేసీఆర్ తోనే అభివృద్ధి సాధ్యమని, మూడోసారి ప్రజలు బీఆర్ఎస్ కే పట్టం కట్టాలని కోరారు.60ఏళ్లలో కాంగ్రెసోళ్ళు ఏమి వెలగబెట్టారని,అభివృద్ధి చేసేవారిని అడ్డుకోవడం తప్ప ఏపని కాంగ్రెస్ చేయబోదని ఆయన హెచ్చరించారు.గ్రామాల్లో కల్లబొల్లి మాటలు మాట్లాడి ప్రజల మనస్సులు చెడగొట్టేందుకు కొత్త నాయకులు కుట్రతో వస్తున్నారని వారి మాటలను నమ్మి మోసపోవద్దన్నారు. కార్యక్రమంలో మహిళలు, యువత, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దినపత్రిక
vishalabharathi
Telugu Daily
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com





# శ్రీ సాయి గీత ఆశ్రమంలో ప్రత్యేక పూజలు

**మంత్రి మల్లారెడ్డి దంపతులు**

**మేడ్చల్ ,విశాలభారతి:** మేడ్చల్ నియోజక వర్గం టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి దంపతులు శ్రీ సాయి గీతా ఆశ్రమంలో ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు గుండ్లపోచంపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ దామన్నగారి ప్రభాకర్ తెలిపారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ మాట్లాడుతూ మేడ్చల్ నియోజకవర్గం నుండి బిఆర్ఎస్ పార్టీ తరపున ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న చామకూర మల్లారెడ్డి భారీ మెజార్టీతో గెలిచేలా దీవించాలని రుద్రాక్ష, జెమ్మీ చెట్లకు ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. అనంతరం సాయి గీతా ఆశ్రమం పెద్దలు శ్రీ సాయి మంత్రి మల్లారెడ్డి దంపతులకు ఆశీర్వచనం చేసి రానున్న శాసనసభ ఎన్నికల్లో మీ గెలుపు తధ్యమని దీవించినట్లు ప్రభాకర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా గ్రంధాలయ చైర్మన్ దర్గ దయాకర్ రెడ్డి, గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధిలోని కండ్లకోయ పట్టణానికి చెందిన కందాడి శశిధర్ రెడ్డి, బొక్క కృష్ణారెడ్డి, దామన్నగారి సందీప్ తదితరులు పాల్గొన్నారు.



# కార్పొరేట్ స్కూల్స్ పై ఆర్టీవోకి ఫిర్యాదు కిషన్ మాదిగ

**వాహన చోదకుల లైసెన్స్ పై ఆరాతీయాలి**

**సికింద్రాబాద్ కంటోన్మెంట్,విశాలభారతి:** సికింద్రాబాద్ కంటోన్మెంట్ పరిధిలోన్న కార్పొరేట్ స్కూల్స్ లో స్కూల్ బస్సులు కండీషన్ లో లేవని తిరుమల గిరి ఆర్టీవో కి ఫిర్యాదు చేసిన కంటోన్మెంట్ ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ కిషన్ మాదిగ.మొన్న బోయిన్ పల్లి పల్లవి మోడల్ హై స్కూల్ లో డ్రైవర్ సంతోష్ గౌడ్ నిర్లక్ష్యానికి బస్ క్లీనర్ మృత్యువాత పడిన విషయం తెలిసిందే. అదే పాఠశాలలో సుమారు నలభైకి పైగా బస్సులు,స్కూల్ విద్యార్థులను గమ్యాలకు చేర్చే వాహనాలు కండిషన్లో లేవని తిరుమలగిరి ఆర్టీవో శ్రీనివాస్ రెడ్డి కి రాత పూర్వకంగా ఫిర్యాదు చేశారు.

తిరుమలగిరి పరిధిలో ఉన్న బడాబాబుల కార్పొరేట్ స్కూల్స్ లో కండిషన్ లో లేని బస్సులు, ఫిట్నెస్ లేని వాహనాలు,డ్రైవర్లకు అనుభవం లేని వారు, లైసెన్స్లే కుండా భారీ వాహనాలు నడపడం వల్ల పెద్ద ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి.

తక్కువ జీతబెత్తలతో డ్రైవర్లను విధుల్లోకి తీసుకోవడం వల్ల పేదింటి దీపాలు ఆరిపోతున్నాయి. అందుకే ఆర్టీవో అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలీ అప్పుడే వాస్తవాలు వెలుగులోకి వస్తాయి అంటున్నారు సియస్టీ ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ కిషన్ మాదిగ.అదిగాకఅమాయకులు ప్రాణాలు తీసితునమో తనమో ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు.కార్పొరేట్ సంస్థలు ఇలాంటి సంస్థలు సమాజానికి చాలా ప్రమాదం,వీలైన తొందరగా వాళ్లపై చర్యలు తీసుకుంటే కానీ సామాన్యులకు న్యాయం జరగదు. తిరుమలగిరి ఆర్టీవో శ్రీనివాస్ రెడ్డి కి ఫిర్యాదు చేసినవారు ఎమ్మార్పీఎస్ కంటోన్మెంట్ ఇంచార్జ్ ఇటిక కిషన్ మాదిగ,సీనియర్ నాయకులు కల్యాణ్ వాల్మీకి ఉన్నారు.

# కంటోన్మెంట్ కి తలసాని రాక, లాస్య కు 'లాసా'?

- ఏకపక్ష నిర్ణయాలతో నేతల్లో అసంతృప్తి
- పాదయాత్ర కు కీలక నేతలు డుమ్మా
- ప్రచారం లో సాయన్న వర్గం ఎక్కడ?
- ఏకపక్ష పోకడలతో ఎవరికి లాభం








**సికింద్రాబాద్ కంటోన్మెంట్,విశాలభారతి:** కంటోన్మెంట్ లో ఏకపక్ష పోకడ సాగిలుతోండను స్థానిక నేతలు మండిపడుతున్నారు.మంత్రి తలసాని శ్రీనివాస్ రాకతో స్థానిక నేతలకు తలనొప్పిగా మారిందని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. దివంగత ఎంఎల్ఏ సాయన్న కు అత్యంత సన్నిహితులుగా ఉన్న నేతలు సైతం ఎన్నికల ప్రచారంకు దూరంగా ఉండడం తో అభ్యర్థి లాస్య నంధిత కు ప్రాణ సంకటంగా మారింది.ఇన్నాళ్లు కలిసిఉన్న నేతలు ఒక్కసారిగా దూరమైపోయారు.దీనికి కారణం తలసాని నియోజకవర్గం కు ఇంచార్జి గా బాధ్యతలు చేపట్టిన రోజు నుంచి నేతల్లో అసంతృప్తి ఎగిసిపడడం, ఈ నెల 18 నుంచి ప్రారంభించిన పాదయాత్ర మొదలుకొని నిన్న బోయిని పల్లి ప్రచారం వరకు కీలక నేతలు కానరాలేదు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవరర్గానికి మనిహారంగా మారిన ఒకటో వార్డ్ బోయిని పల్లి లో, కార్మికుల శాఖ మంత్రి మల్లారెడ్డి, కాకా దివంగత నేత సాయన్నతో గత 30ఏళ్ళు అనుభవం ఉన్నా నేతలు కూడ సాయన్న వారసుల కు బాసట నిల్వాల్సిన వారు ఇతర నియోజకవర్గంల్లో ప్రచారం చేయడం, ఆయన ఉన్న సమయం లో కీలక పదవులు అనుభవించి ప్రచారం లో మొఖం చాటేసి సొంత వ్యాపారం తలమునకలయ్యారు. లాస్యకు కనీస మద్ధత్తు తెలుపకుండా నోరుమీదపదం లేదు అంటే వారి అసంతృప్తి ఏమేరకు చేరిందో అర్థం చేయూకోవచ్చు. కేవలం మంత్రి తలసానికి ఇంచార్జి బాధ్యతలు అప్పగించడంతోనే ఈ నేతల్లో దూరం పెరిగిందని సమాచారం. మరోవైపు కొందరికి మాత్రమే మంత్రి పెద్దపీట వేయడం తో మరి కొందరికి అసలు ఏమాత్రం ప్రాధాన్యత ఇవ్వడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ ప్రభావం ఎంఎల్ఏ అభ్యర్థి లాస్య నందిత పై అధికంగా కనిపిస్తుంది. నేతల్లో ఉన్న అసమ్మతి,రోజు రోజుకు పేరుసుతోంది.ఎన్నికలు దగ్గర పడుతున్న సమయం లో నేతలు ప్రచారం కు దూరం కావడం తో గెలుపు నల్లేరు పై నడక అన్న చందంగా మారనుందని మరికొందరు చెపుతున్నారు.నిజానికి సాయన్న ఉన్నన్నాళ్లు అందరిని కలుపుకుని ముందుకు సాగారు, కానీ నేడు ఆ పరిస్థితి లేదు. మర్రి రాజశేఖర్ ఇంచార్జి గా ఉన్న నేతల్లో సైక్యత ఉంది కాని మంత్రి తలసాని రాక తో ఆధిపత్యం చేయడం, స్థానిక నేతలను కట్టడి చేయడం, నియమాలు నిబంధనలు అంటూ గిరిగీశారు. దీనితో నేతలు అలక పునారు.ఇప్పటి కైనా మంత్రి నేతలను బిజిగిస్తే సరే లేదంటే గెలుపు పై ఆశలు సన్నగిల్లే అవకాశాలు తప్పవని నియోజక వర్గం ప్రజలు అంటున్నారు.

# అభ్యర్థుల ఎన్నికల ఖర్చులపై అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి

**మేడ్చల్, విశాలభారతి:** శాసనసభ ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థుల ఎన్నికల ఖర్చులపై అధికారులు ఎప్పటికప్పుడు తెలుసుకోవడంతో పాటు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని ఈ విషయంలో అభ్యర్థులు ఎన్నికల కమిషన్ సూచించిన డబ్బుల కంటే ఎక్కువ ఖర్చు చేసినట్లయితే చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని దీనిపై నిక్కచ్చిగా వ్యవహరించాలని మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ తెలిపారు. ఈ విషయంలో ప్రతి రోజూ ఉదయం టిఫిన్ నుంచి మొదలుకొని ప్రచారం తదితర కార్యక్రమాలు ముగిసే సమయం వరకు ఎన్నికల సంఘం రేట్లను నిర్ణయించిందని దాని ప్రకారం ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు జిల్లా అధికారులకు సహకరించాల్సిందిగా సూచించారు. ఒక్కో పార్టీ నుంచి బరిలో ఉన్న అభ్యర్థి ఖర్చు ఎన్నికల్లో రూ.40 లక్షలకు మించొద్దని ఎన్నికల సంఘం ఆదేశాలు ఉన్నాయని ఈ సందర్భంగా జిల్లా ఎన్ని



కల అధికారి, కలెక్టర్ గౌతమ్ వివరించారు. శాసనసభ ఎన్నికలలో ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థుల రోజువారీగా చేసే ఖర్చు వివరాలు పక్కాగా నమోదు చేయాలని భారత ఎన్నికల సంఘం పక్కా ప్రణాళిక రూపొందించిందన్నారు. జిల్లా వ్యాప్తంగా ఆయా పార్టీల నుంచి ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు రూ.40 లక్షలకు మించి వ్యయం చేయరాదని స్పష్టమైన ఆదేశాలు ఉన్నట్లు తెలిపారు. జిల్లాలో రోజువారీ ఖర్చు వివరాల సేకరణపై ఎన్నికల వ్యయ పరిశీలకులుగా జిల్లా ట్రెజరీ అధికారి యాదగిరి, జిల్లా సహకార శాఖ అధికారి శ్రీనివాస్రావు వ్యవహరిస్తారని వారు ప్రతిరోజూ ఆయా పార్టీలకు సంబంధించిన ఎన్నికల ఖర్చుల వివరాలను సేకరిస్తారని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్ ప్రక్రియ ప్రారంభం నుంచి ఎన్నికల ప్రచారం పూర్తయ్యే వరకు చేసే ప్రతి పనికి అయ్యే ధరల వివరాలను ఎన్నికల కమిషన్ రూపొందించిందని దాని ప్రకారం ఎక్కడెక్కడ ఏఏ కార్యక్రమాలు నిర్వహించినా ఎన్నికల కమిషన్ ప్రకారం ఖర్చులను పరిగణలోకి తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ స్పష్టం చేశారు.